అర్ధరాత్రి - అత్యవసరాన్ని?

యల్లంకెల్టి రాయి

"నా గుండెల్లో ఎక్కడ మేకు కొట్టినాసరే ... మీ బొమ్మే కనపడుతుంది."

"నా ఫోటో లేవన్నా మింగావా ఏమిటి?"

.....

"మీ ఊరు వైజాగేనా?"

"అరె మీకెలా తెలుసు?"

"పిచ్చాసుపత్రి పక్కన కదూ మీ ఇల్లు?"

"నాకు తెలియకుండా మా ఇంటికి వచ్చారా ఏమిటి?"

.....

ఇదీ భారతీ ప్రేమ జాడ్యంతో బాధపడుతున్న శేషగిరి వరస...

"రాఘవా!"

"....."

"ఒరేయ్ రాఘవా!"

"....."

"నీ స్నేహితుడిలా కృష్ణానది పొలవుతుంటే చచ్చేట్టు నిదరోతున్నావా?"

"....."

"నువ్వన్నా లేవరా మురళీ!"

"....."

"ఆ బారతికే అనుకొన్నాను. మీకూ నేను బ్రతకడం ఇష్టం లేదుట్రా?"

"....."

శేషగిరి బొటబొటా కన్నీళ్ళు కార్చేశాడు. ఆ నీళ్ళు గదిలోని అన్నితూములోంచి బయటకు ప్రవాహంగాపోయి, గదంతా తడిసిపోయినట్టయింది. తన కన్నీళ్ళను చూసుకొని మరీ ఘొల్లున ఏడిచేశాడు గిరి. రాఘవరావు కోపంగా నిదురలేచాడు.

"ఒరేయ్ శేషిగా! ఏమిట్రా ఇది? ఈ గదికి తూములుండబట్టి సరిపోయిందిగాని, లేకపోతే నీ కన్నీళ్ళతో గది నిండిపోయి వెంటిలేటర్సులోంచి మరీ బయటకు పడేవి. ఊరికే, వెధవ గొడవచెయ్యక! మళ్ళీ లేపావంటే మక్కె విరగ్గొడతా!" అంటూ అటు తిరిగి పడుకొని మళ్ళీ నిదురపోసాగాడు. కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడిచినయి. శేషగిరి అలారం క్లైంపీస్ వంక చూశాడు. పదకొండయింది.

"ఒరేయ్ రాఘవా!"

"ఊ !" నిదరలోనే మూలిగాడు రాఘవ.

"నేను కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నారా !"

"ఎప్పుడు ?" నిదరలోనే మాట్లాడుతున్నాడు రాఘవ.

"ఇప్పుడే !"

"తెల్లారి చద్దువుగానిలే పడుకో !"

"లాభం లేదురా !"

"సరే పోనిలే పో ! తలుపు దగ్గరికేసెళ్ళు !"

"వెళ్ళిరానుట్రా ?" లేచినుంచొని చొక్కాతో కన్నీళ్ళు తుడుచుకొంటూ అన్నాడు గిరి.

"ఇదిగో చూడు గిరీ ! వచ్చేప్పుడు పొండు కొట్లో సిగరెట్లు అరువు పట్టుకురా !"

"నేనింకెలా వస్తానురా ?"

"పోనీ ఎవరితోనన్నా పంపించు !" గురక కొట్టసాగాడు రాఘవ.

మళ్ళీ కొద్దికాలం నిశ్శబ్దం తాండవించింది. శేషగిరికి ఎక్కిళ్ళు వచ్చినయి. మురళీ దగ్గరికెళ్ళి తట్టి లేపసాగాడు.

"మురళీ !"

"ఏవిట్రా అర్ధరాత్రి గోల !" విసుగ్గా అని మళ్ళీ పడుకొన్నాడు మురళి.

"మురళీ !" జాలిగా పిలిచాడు గిరి.

"వూ !"

"ఒకసారి లేరా !"

లేచి కూర్చునే నిదురపోతున్నాడు మురళి.

"నేను వెళ్తున్నానురా !"

"ప్లాస్కు తీసుకెళుతున్నావా ?"

"నే వెళ్లేది టీ కి కాదురా ?"

"మరెక్కడికి ?"

"కృష్ణానదికి !"

"కృష్ణాగాడి దగ్గరికా ?"

"కాదురా !"

"కాకపోయినా సరే ! వాడి దగ్గరకెళ్ళి ఒక అయిదు రూపాయలు నేనిమ్మన్నానని చెప్పి అప్పు పట్రా ! మనియార్డరొచ్చాక యిచ్చేదాంలే !"

"నే నక్కడికి వెళ్ళటం లేదురా !"

"ఆ అయిదులో నీకూ రెండిస్తాలే !"

"నేను వెళ్లేది కృష్ణానదిలో పడి ఆత్మహత్య చేసుకోవటానికి !"

"ఆ !" అదిరిపడ్డాడు మురళి. అతని నిదరంతా పదిలిపోయింది.

'ఆత్మహత్యా !" ఆశ్చర్యంగా నోరు తెరచాడు.

"అవునురా !"

"ఎందుకూ ?"

"అది చాలా పెద్ద స్టోరీరా !"

"పోనీ, చిన్నదిగా వినిపించూ !"

"చెప్పబుద్ధిరావటం లేదురా ! గుండె పగిలిపోతూంది !"

మురళి కాసేపు ఆలోచించాడు.

"పోనీ.....అజా ఆలజీ నోట్ బుక్‌లో రాసియ్యి"

"అమ్మ బాబోయ్ ! ఆ లెక్చరరు చెవి నలిపి వేస్తాడు !"

"మరి ఏం తగలడ్తానంటావ్ ?" విసుగుతో గట్టిగా అరిచాడు మురళీ.

ఆ అరపుకు రాఘవలేచి కూర్చున్నాడు. ఇదంతా శేషగిరి తాలూకు గొడవేనని గ్రహించాడు. ఒళ్ళు మండిపోయింది.

"ఒరేయ్ ! నువ్వు పడుకొంటావా ? నాలుగు బాదమన్నావా !" కోపంతో శేషగిరివంక చూస్తూ అన్నాడు రాఘవరావు.

శేషగిరి అరగాలను కన్నీళ్ళు కార్చేశాడు.

మురళీ శేషగిరిని చూసి పావుగంట సేపు జాలిపడి పోయాడు.

"అసలెందుకురా ? అలా ఏడుస్తావు కారణం చెప్పకుండాను ! ఏ అమ్మాయన్నా ఏవన్నా అన్నదా?"

"ఎవ్వరూ ఏవీ అనలేదురా."

"అబ్బే ! వీడికిలా లాభం లేదురా" చొక్కా చేతులు పైకి మడుస్తూ అన్నాడు రాఘవరావు.

"ఒరేయ్ నువ్వుండరా, అసలు సంగతేవిటో కనుక్కోనీ" రాఘవ చేతులు పట్టుకొని ఆపుతూ అన్నాడు మురళి. శేషగిరిరావు భుజంమీద చెయ్యి వేసి బుజ్జగిస్తూ అన్నాడు.

"ఒరేయ్ శేషూ ! ఆత్మహత్య చేసుకోవటం తప్పదంటావా ?"

"తప్పదురా !" దుప్పటితో కన్నీళ్ళు తుడుచుకొంటూ అన్నాడు శేషు.

"దానిక్కారణం చెప్పితగలడరా ?" విసుగుతో అరిచాడు మురళి.

"ఇప్పుడు చెప్పలేనురా ! నా బుర్ర వేడెక్కి పొడయిపోయింది."

మురళీ ఆలోచనలో పడ్డాడు.

అర్ధరాత్రి-ఆత్మహత్యా

"ఒరేయ్ ! పోనీ ఒక పని చెయ్యి. రెండింటికి అలారం పెడతాను. అప్పుడు లేచి చెప్పు, నీబుర్ర కూడా ఫ్రెష్‌గా ఉంటుంది. ఏవంటావు ?"

"బాగానే ఉందనుకో ! మరి ఆత్మహత్యో ?"

"మాకు చెప్పేసి వెంటనే రిక్షా కట్టించుకెళ్ళు."

"సరే !" అంటూ పడుకొన్నాడు శేషు.

మురళీ అలారంకీ పెట్టి తను కూడ పడుకొన్నాడు.

అలారం రెండింటికి కొట్టగానే శేషగిరిరావు ఎవరో లేపినట్టు లేచి కూర్చున్నాడు. పోలీసుటాణా లోంచి రెండు కొట్టారు. మురళీని తట్టిలేపాడు. బద్ధకంగా లేచికూర్చున్నాడు మురళీ.

"ఒరేయ్ మురళీ చెప్పున్నావినరా ! మళ్ళీ టైమయి పోతుంది" హడావిడిగా అన్నాడు శేషు.

"ఉండుండు ! వాణ్ణి కూడా లేపనీ" అంటూ రాఘవను కూడ లేపాడు మురళీ.

"ఏవిట్రా ! వీడింకా పడుకోలేదా ?" కళ్లుర్ర జేస్తూ అన్నాడు రాఘవ.

"హబ్బే ! ఇది ఇందాకటి ఘట్టం కాదులేరా. ద్వితీయాంకము" రాఘవను వూరుకోబెడుతూ అన్నాడు.

"ఊ ! ఏడవమను" విసుగుతో అన్నాడు రాఘవ.

"మరిరా, సరిగ్గా రెణ్నెల్లక్రితం....." ప్రక్క నున్న కూజాలోని నీళ్ళు త్రాగి మళ్ళీ మొదలెట్టాడు శేషగిరి.

"సరిగ్గా రెణ్నెల్లక్రితం నేను భారతిని ప్రేమించారా !"

"పాపం ! ప్రేమట్రాజెడీ అన్నమాట" సాను భూతి చూపాడు మురళీ.

"ఆ, నా ప్రేమ ఒక నెలా పది రోజులసేటు ఇంకొకరి ప్రమేయం లేకుండా దిన దినాభివృద్ధి అయింది."

"ఆ అమ్మాయికి తెలుసా నువ్వింత హంగామా చేస్తున్నట్టు ?" మురళీ తన సందేహం వెలు బుచ్చాడు.

"తెలియకేంరా ? నేను తన వంక చూడనప్పుడు, తను నావంకే చూస్తుండేది."

"నీకెలా తెలుసు ?"

"అదంతా సైకాలజీలేరా. రోజూ సాయంత్రం అద్దె సైకిలు వేసుకొని ఆ అమ్మాయి ఇంటి ఎదు రుగాఉన్న కిళ్ళీబడ్డి దగ్గరకు వెళ్లేవాణ్ణి" కాసేపాగి మళ్ళీ అన్నాడు. "మొన్న ఫస్టుకు, ఇరవై మూడు రూపాయలు చిల్లర అయిందిరా అద్దె బిల్లు" ఉసూరు మన్నాడు శేషు.

"పాపం !" బిల్లు మాట వినగానే రాఘవకు కూడా కొద్దిగా జాలి వేసింది.

"తిరగ్గా, తిరగ్గా చివరకు మొన్న పన్నెండో తారీ ఖున ఒంటరిగా బారేజుమీదకు షికారు వెళ్తు న్నట్టు తెలిసింది. వెంటనే రెండ్రోజులుముందే అద్దె సైకిలు తీసుకొని బారేజుమీద కాశాను. ఆ రెండు రోజులు సిగరెట్టు కాలవలేదంటే నమ్ము."

"నమ్మానురా" అన్నాడు మురళీ.

"సాయంత్రం అయిదింటికల్లా రిక్షా మీద బారేజు కొచ్చింది. మెల్లగా నడుస్తూ ఒకచోట ఆగింది. వెనుకనే వెళ్ళి "నమస్కారమండీ" అన్నాను. నా వంక చూడకుండానే "నమస్తే" అన్నది. సైకిలు స్టాండువేసి ప్రక్కన పెట్టాను. ఆమె ప్రక్కకెళ్ళి నుంచున్నాను. "ఏవండీ" అన్నాను నసుగుతూ.

"ఏవిటీ ?" అంది కోపంగా. "షికారు కొచ్చి నట్టున్నారు...హి...హి...హి" అంటూ నవ్వాను.

"కనవట్టంలా" మెల్లగా నడుస్తూ అందామె. "నేను...మీకు తెలుసుగా" వేళ్ళు లెక్క పెట్టు కొంటూ అన్నాను. "తెలుసు...నా జూనియర్" అంది.

"అది చదువులో సంగతండీ ! కాని...ప్రేమలో హి...హి...మీకన్న చాలా సీనియర్‌నండీ" అన్నాను వెకిలిగా నవ్వుతూ.

"ఇంతకీ హేవంటావు" అంది ఇంగ్లీషులో.

అనుకోకుండా వచ్చిన ఆ అవాంతరానికి హడలి పొయ్యాను.

> తల్లి: ఎందుకురా అలాగోడ ఆనుకొని వంగున్నావు ?
>
> కొడుకు: మరి రేపు బడిలో నోటిలెక్కలు సరిగా చెప్పక పోతే గోడకు రీ వేయిస్తా మన్నారు మా మాస్టారు. అందుకని ఎలా వేయాలో నేర్చు కుంటున్నాను.
>
> బాపనపల్లె అర్జునయ్య (తిరుపతి)

"మీరంతా ఇంగ్లీషులో కోప్పడితే నేనేవయి పోను" అని ధైర్యం చేసి అన్నాను.

"మీ యింటిపేరేమిటండీ" అని నసుగుతూ అన్నాను.

"ఎందుకూ ?" అంటూ నావంక విచిత్రంగా చూసింది.

"హ....ఏమీలేదు....మనిద్దరీ పేర్లూ జ్యోతి ష్కులకు చూపించి మన గ్రహబలాలు సరిపోతవేమో చూస్తాను" సిగ్గుపడుతూ అన్నాను.

"గ్రహాలు సరిపోయేటట్లే నా పేరు పెట్టారు కాబట్టి నేను చూపించుకోనక్కరలేదు. కాని మీరు తప్పక చూపించుకోవాలి. మీ గ్రహబలం ఏమాత్రం బాగో లేదు" అందామె కోపంగా.

"అబ్బే ! హలా అంటే కాదండీ, నాదో చిన్న మనవి...." తలవంచుకొంటూ అన్నాను.

"ఏవిటీ ?" అందామె.

కొద్దిగా కవిత్వం చెప్పాలనిపించింది. తలఎత్తి చూశాను. కృష్ణానదికి అటొక కొండా, ఇటొక కొండా కనపడినయి. కృష్ణానది నిండుగా ప్రవహిస్తోంది. వెంటనే నాలో "కవిత్వావేశం" వచ్చింది. భావగీతం ఒకటి అలాపించాలనిపించింది. ఎలుగెత్తి పాడాను.

ఓ కృష్ణానదీ ! పవిత్రదియానిధీ !
ఇటుప్రక్కొకటీ, అటుప్రక్కొకటీ,
పెద్దపెద్ద దబ్బాల్లాగా,
నిలబడె నా నల్లకొండలు,

తన్మయత్వంలో కళ్ళు మూసుకొని పాడసాగాను.

"మీరు నను ప్రేమించకపోతే నాకొచ్చే
మీహృదయంలో పెద్దలాకు. [షాకు,
నన్నిడి చినువ్వెక్కడికీ పోకు,
అది నాహృదయంలో బాకు,
నన్నెప్పుడూ చూడకు పరాకు,
అదినాకెంతో పెద్దచిరాకు."

ఇలా అని ప్రక్కకు చూడగానే పావు ఫర్లాంగు దూర ములో ఆమె వెళ్ళిపోతూ కనిపించింది. పరుగెత్తు కెళ్ళి కలుసుకొన్నాను. మా ఇద్దరిమధ్య సంభాషణ ఇలా నడిచింది.

"ఏవండీ ! వెళ్ళిపోతున్నారే" అన్నాను ఒగ రుస్తూ.

"ఇదిగో ! కానిస్టేబ్‌ల్స్‌ను పిలవమంటావా ?"

"అమ్మ బాబోయ్ ! ఆ పనిమాత్రం చెయ్యొద్దు .....మీకు పుణ్యముంటుంది."

"అట్టయితే తొందరగా వెళ్ళిపో ఇక్కడినుంచీ !"

'రెండు మినిట్స్‌లో నా మనవి మనవి చేసుకొని వెళ్ళిపోతా....."

'సరే....రెండు ముక్కల్లో చెప్పెళ్లు !"

"వినండి ! ఈ అనాథ ప్రేమపక్షి గాథ. విని అగ్రహించినాసరే, అనుగ్రహించినా సరే .....!"

"మిస్టర్ ! ఇంట్రడక్షన్ తీసేసెయ్యి."

"చిత్తం ! నేను మిమ్మల్ని రెండు నెలల లోపు నుంచీ ప్రేమిస్తున్నాను. నా గుండెల్లో ఎక్కడ మేకు కొట్టినాసరే. మీ రక్కడినుంచి చూస్తే లోపల మీ బొమ్మే కనపడుతుంది."

"నా ఫోటో తేవన్నా మింగావా ? ఏమిటి ?"

"నా హృదయం అనే డ్రాయింగ్ పేపర్‌మీద మీ చిత్రం అలా చిత్రించుకుపోయింది."

"చూడు బ్రదర్ ! నాకు టైమయిపోతుంది. ఒకమా టడుగుతున్నాను. మీ ఊరు నైజాగేనా?"

"అరె మీకెలా తెలుసు ?"

"పిచ్చానువత్రి పక్కనకదూ మీ ఇల్లు ?"

"నాకు తెలియకుండా మా ఇంటికి వచ్చారా ఏమిటి ?"

"ఓహ్ ! అదన్నమాట సంగతి...." అంటూ రిక్షా ఎక్కింది.

"ఏనండోయ్ ! ఈ ప్రేమ పక్షి ప్రేమ గాథ వినకుండానే వెళ్ళిపోతున్నారా ?"

"విన్నాగా ?"

"మీరు నా ప్రేమను అనుగ్రహించకపోతే ఈ కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకొంటాను."

"నేను తిరస్కరించిన తక్షణమే చేసుకొంటారా?"

"నిండు ప్రాణాన్ని చూస్తూ, చూస్తూ తక్ష ణమే ఎలా వదిలేయనండీ ? ఒక పదిహేను రోజులు టైము తీసుకొంటాను."

"అట్టాయితే నాకు బాధ లేదు. నిరభ్యంతరంగా ఆత్మహత్య చేసుకోవచ్చు" అంటూ వెళ్ళిపోయింది.

"సరిగ్గా ఇవాళ పది హేనో రోజు....నే వెళుతున్నానురా" అంటూ లేచి నుంచున్నాడు శేషు.

"ఓరీ శేషిగా ! నీ కంతకంటె మంచి అమ్మాయిని తెచ్చి పెళ్ళి చేస్తాంగాని పడుకో" మళ్ళీ పడుకొంటూ అన్నాడు రాఘవ.

"లాభం లేదురా ! నాలాంటి సత్యశీలుడు ఒక్కసారి ప్రేమిస్తాడు. వాడికిహ ప్రేమ ఉండదు.

"ఆ ఒక్కసారి ఫెయిల్యూర్ అయితే, వాడి జీవితం కూడా అంతే !"

"పోనీ పెళ్ళి లేకుండా మామూలుగా వుండిపోరా !" మురళీ విచారంతో అన్నాడు.

"ఉండలేనురా ! భారతి తన భర్తతో షికార్లు కొడుతుంటే జీవితాంతం ఆసీన్‌లు చూస్తూ ఊరుకోనా ? అంతకంటె ఉరి పెట్టుకు చావడం బెటరు!"

"పోనీ ఎవరితోనన్నా రికమెండ్ చేయించి సన్యాసుల్లో చేర్పిస్తాం గాని, మరీ బొత్తిగా ఛస్తానంటా వేమిరా ?" విసుగుతో అన్నాడు రాఘవ.

"ఎందుకొచ్చిన సన్యాసంరా ? పోలీసాళ్ళతో బాధ. లాటీలతో మక్కె లిరగ్గొడతారు !"

"మరెలాగురా ?" కోపంతో అరచాడు రాఘవ.

"నన్నావకండిరా ! మీకు పుణ్యముంటుంది." కన్నీళ్ళు కార్చబోయి రాఘవానిచూసి తగ్గాడు శేషు.

మురళీ తీవ్రంగా ఆలోచిండసాగాడు. అయిదు నిమిషాలు గడిచిపోయినయ్.

"ఒరేయ్ శేషూ ! ఒక ఐడియా వచ్చింది. పోనీ ఇంకో అమ్మాయిని ప్రేమించరాదూ ?"

శేషగిరి ఉసూరుమన్నాడు. "లాభం లేదురా, నా హృదయాన్ని భారతి చేతికిచ్చేశాను" అంటూ లేచినుంచున్నాడు.

"వెళ్తున్నారా !" అంటూ గదంతా కలియచూశాడు.

"సరే ! వెళ్ళిరారా !" అంటూ మురళీ కూడా ముసుగుపెట్టుకొన్నాడు.

తలుపు దగ్గరకేసిన చప్పుడయింది. మరుక్షణంలోనే తలుపు దభాలున తెరుచుకొంది.

"ఒరేయ్ ! మురళీ, రోడ్‌మీ దెవ్వరూలేరు. భయంగా ఉంది. బారేజ్ దాకా తోడు రారా."

"ఒరేయ్ ! నీ ఆత్మహత్య సంగతి అలా ఉంచి ముందు మా ఆత్మలు హత్య చేస్తున్నావురా."

"మళ్ళీ మళ్ళీ మీతో మాట్లాడతానట్రా.... ఇవాళొక్క రాత్రే గదుట్రా ?"

"సరే ఏం చేస్తాం.....వద ?" అంటూ మురళీ లేచి చొక్కా వేసుకొన్నాడు.

శేషు బయటకు వచ్చాడు. వెనుకనే మురళీ కూడ రాఘవ చెవిలో ఏదో చెప్పి తనూ వచ్చాడు. ఇద్దరూ మౌనంగా నడువ సాగారు. దారిలో హోటల్ దగ్గర కొచ్చారు.

"ఒరేయ్ ఆఖరిసారి టీ త్రాగరా" అన్నాడు మురళీ.

కాసేపు ఆలోచించి "సరే వద !" అంటూ లోపలికి దారి తీశాడు శేషు. టీ తాగారు. మళ్ళీ నడక సినిమా హాల్ ప్రక్కన్నుంచీ వెళుతున్నారు.

శేషూ ! ఈ ఇంగ్లీషు పిక్చరు చూశావా" అన్నాడు మురళీ.

"లేదు."

"ఈ పిక్చరు చూడనివాడు బ్రతకటం అనవసరంరా."

"ఎలాగు చస్తున్నాగదరా."

"అదే నేనేది, రేపు మాట్నీ చూసి చస్తే ఏం అని ?"

శేషగిరి కొద్దిసేపు ఆలోచించాడు. ఒక నిశ్చయానికొచ్చినట్లు మళ్ళీ ముందుకు నడువసాగాడు. "వద్దులే వద !" అని మురళీ చెయ్యి పట్టుకొన్నాడు.

బారేజుమీద నడవటం మొదలు పెట్టారు.

అర్ధరాత్రి-ఆత్మహత్యా

"మళ్ళీ ఎప్పుడు కలవటం ?" ప్రశ్నించాడు మురళీ.

"నెక్స్ట్ బర్త్‌లో" ఆకాశంవంక చూస్తూ జవాబిచ్చాడు శేషు.

బారేజు మధ్య కొచ్చేశారు.

శేషు సడన్‌గాఆగి అన్నాడు "ఒరేయ్ లాంచ్‌లో నా బట్టలున్నాయిగాని తీసుకొచ్చి రూమ్‌లో పెట్టు!"

"సరేలేరా తెచ్చి జ్ఞాపకాలం నేను తొడుక్కుం టాను."

"మరే ! ఇంకోటి ! టైలరు క్రిష్ణాగాడిదగ్గర భారతికోసం ఒక జాకెట్టు కుట్టించాను. అది తీసు కొని నీ [illegible] నా ప్రెజంటేషన్ క్రింద ఇచ్చెయ్యి!"

"పెళ్ళి అవ లేదుగారా ?" బిక్కమొగం వేశాడ మురళీ.

"అయినప్పుడు సంగతే !" అంటూ నదిలోకి తొంగి చూశాడు.

"ఒరేయ్ ! మరీ అంత దూకుడుగా ప్రవహి స్తోందేరా ?"

"అలాగే ఉంటుందిలేరా ! తొందరగాకానీ ! నేను బొంబాయిదూరం పోవాలి !"

కొద్ది సన్‌లైట్
చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ

కళ్లారా చూస్తే నమ్మకం: శంకరం పీత ఉతికిన మెరిసే తెల్ల వస్త్రను చూచి చాలా సంతోషించిన ట్లున్నాడు. తెల్లగాను, కాంతిగాను, ఉతుకబడిన ఈ బట్టల దొంతర, దుప్పట్లు, తువ్వాళ్లు, చూడండి—ఇవన్నీ అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి.

సన్‌లైట్‌యొక్క గుణవంతమగు సమృద్ధయిన సింగ బట్టలను చాలా శుభ్రముగా ఉతుకును మరియు బాదక్క ర్లేకుండానే బట్టలోగల ప్రతీ మురికి అణువునూ తొలగించి వేయును! దీనిని మీరే స్వయంగా ఋజువు చూడుకోండి!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

B.267-X52 [illegible]

[హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి]

శేషు కళ్ళుమూసుకొని ఒక కాలు బారేజు గోడమీద వేశాడు. మళ్ళీ వెనక్కు తగ్గాడు.

"ఒరేయ్ చాలా ఎత్తుగా ఉన్నట్టుంది. నేను పడే చోట పెద్ద రాయిగిన్నా ఉండి కాళ్ళు ... చేతులు విరుగుతే?"

"చచ్చేవాడి కివన్నీ ఎందుకురా ?"

శేషు బారేజు గోడమీద మళ్ళీ కాలేశాడు. ఇంతలో వెనుక సైకిలాగిన చప్పుడయింది. ఇద్దరూ వెను దిరిగారు.

కానీస్టేబుల్ కాకీచొక్కా, చేతిలో లాఠీ, కళ్ళజోడూ తలకు మఫ్లర్ చుట్టుకొని మఫ్తీలో కాన్‌స్టేబుల్ కనబడ్డాడు.

"ఏయ్ ! ఏం చేస్తున్నా రిక్కడ ?"

శేషగిరి ఒణికిపోయాడు. ఒళ్ళంతా చెమట్లు పట్టేసినయ్.

"అబ్బే ఏంలేదండి ! నది....ని చూస్తున్నాము" జవాబిచ్చాడు మురళీ.

'రెండున్నర" టైము చూసుకొని అని "తెల్లారు జామున రెండున్నరకు నదిని చూడటానికి వచ్చారా... ఏయ్ ? నిజం చెప్పండి. ఆత్మహత్య చేసుకోవటాని కొచ్చారు. అవునా ?" లాగీ లిప్తుతూ గద్దించా డతను.

"నేను కాదండి !....వీడే ఆత్మహత్య చేసుకొంటా నంటున్నాడు" శేషును చూబిస్తూ అన్నాడు మురళీ.

"ఏమోయ్ ! పద.....స్టేషన్‌కి నడు."

"అ.. బ్బె...బ్బె...ఊరికే వీడితో అన్నానండి !" కంగారుతో అన్నాడు శేషు.

"ఒరేయ్ ! వూరికే అంటా వేమిట్రా. ఇందాక చెప్పలేదూ ?"

"చెప్పలేదు" ఒణికిపోతూ అన్నాడు శేషు.

"ఇంత అబద్ధవంట్రా ! ఏవండీ కానిస్టేబుల్ గారూ, మరేమో వీడి ఫస్ట్‌లవ్ ఫెయిల్యూర్ అయిం దండీ. అందుకని...

"ఏమోయ్ ?" శేషు వంక కోపంతో చూస్తూ అన్నాడు కానిస్టేబుల్.

"అబ్బే....అంతా పట్టిదేనండీ....ప్రేమ ఫెయి లయితే మాత్రం మళ్ళీ ప్రేమించగూడదేమిటి? దానికోసం ఆత్మహత్య ఎందుకు ?"

"ఒరేయ్ ?... ఎంతమారి పొయ్యావురా...పెళ్ళి చేసుకోమన్నా నద్దన్నాడండి ?"

"ఆ ! ..!పెళ్ళి చేసుకోకుండా ఎవడుంటాడోయ్.. అందులో ఈ కాలంలో... సరదాకి అన్నానండి ఎస్. ఐ. గారూ !"

"వోరి పిడుగా ! నీ హృదయం భారతి చేతి కిచ్చేశానన్నావు. అది కూడ అబద్ధమేనా ?"

"హృదయ మనేది చేతి కొస్తుందా ఏమిట్రా భారతి చేతి కివ్వడానికి ?"

"అయ్యా కాన్‌స్టేబుల్‌గారూ ...విన్నారుగా.... ఇహతవరిదయ" అక్కడే కూలబడ్డాడు మురళీ.

కాన్‌స్టేబుల్ కాసేపు ఆలోచించి "సరే ! ఇంటికి పొండి" అన్నాడు.

"ఏయ్ రిక్షా ?" శేషగిరిరావు పిలిచి ఎక్కి కూర్చున్నాడు. మురళి కూడా శేషు ప్రక్కనే కూల బడ్డాడు.

కాన్‌స్టేబుల్ సైకిలెక్కి రిక్షా వెనుక బయ ల్దేరాడు.

కాసేపాగాక మురళీ అన్నాడు. "అద్దేవిట్రా శేషూ ! నువ్వు నిజంగా చావదల్చుకోలేదా ?"

"నిజంగా చద్దామనుకొన్నాననుకో...కాని ఈ కాన్‌స్టేబుల్ పీనుగ ఒకడు తగలడ్డాడు. ఏం చెయ్యమంటా ?....అట్టే మాట్టాడితే జైల్లో వేస్తాడు....ఎందుకొచ్చిందిలే.. పనులన్నీ చూసుకొని తీరిగ్గా ఇంకో నెల రోజుల్లోవల చస్తాను."

రూమ్ దగ్గర కొచ్చింది రిక్షా.

ఇద్దరూ రూమ్‌లోకి వెళ్ళారు. వెనుకనే వచ్చిన కాన్‌స్టేబిల్‌ని చూసి శేషు మళ్ళీ వణికిపోయాడు అతను కళ్ళ జోడు తీసి టేబుల్‌మీద పెట్టి మఫ్లర్ విప్పాడు శేషు ఆశ్చర్యబోయాడు. "ఓరి రాఘవా ? నువ్వట్రా..."అరిచేశాడు.

"ఏడిశావ్‌లేగాని పడుకో."

* * *

రెండు నెలల్లో తన పెళ్ళి శుభలేఖలు తనే స్వయంగా అందరికీ పంచిపెడుతూ కనబడ్డాడు శేషు. ★

PAKCO పాక్కో సో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దృఢమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)
Phone:3617 పోస్టుపాక్స్ నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

కుదుళ్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవ కుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలో గాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.

రీటా

అందమైన కేశ సంపదకు

రీటా కంపెనీ,
మద్రాసు-1

R-57G